# బీఎస్ఎన్ఎల్‌కు 4జి, 5జి సర్వీసులు ప్రారంభించాలి

**వరంగల్ జిల్లా, ఘంటారావమ్:**
బిఎస్ఎన్ఎల్‌కు 4జి, 5జి సర్వీసులను వెంటనే ప్రారంభించాలని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ ప్రధాన కార్యదర్శి జూలపల్లి సంపత్ రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాల సముద్రం లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంపత్‌రావు మాట్లాడుతూ.. బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ 10వ అఖిలభారత మహాసభలు అస్సాం రాజధాని గౌహతిలో ఈ నెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు మూడు రోజులు అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయన్నారు. ఈ మహాసభలలో దేశం నలుమూలల నుండి 700మంది ప్రతినిధులు హాజరుకాగా బీఎస్ఎన్ఎల్ పరిరక్షణ, బిఎస్ఎన్ఎల్‌లో 4జీ, 5జీ సర్వీసులను ప్రారంభించుటకు అనేక ఆటంకాలను కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరుపై అనేక మంది వక్తలు ప్రసంగించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బిఎస్ఎన్ఎల్‌లో 4జి, 5జి సర్వీసులను




ప్రారంభించడానికి కృషిచేయాలని మహాసభలో డిమాండ్ చేశారని తెలిపారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు 2017 జనవరి1 నుండి మూడవ వేతన సవరణ అమలు చేయకుండా కాలయాపన చేయడమేకాక పెన్షనర్లకు పెన్షను సవరణ కూడా అమలు చేయలేదు వీటిని వెంటనే అమలు చేయాలని కరోనా సమయంలో ఫ్రీడ్ చేసిన డిఏను కేరళ హైకోర్టు తీర్పు ప్రకారం అమలు చేసి డిఏ ఎరియర్స్ ను చెల్లించాలని ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతినిధుల సభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందని తెలిపారు. ఇదే సభలో మూడు సంవత్సరాలకు 25 మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని అందులో తెలంగాణ నుండి తనకు సహాయ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని సంపత్ రావు తెలిపారు. ఈ కార్యక్ర మంలో వరంగల్ జిల్లా కార్యదర్శి బి. శ్రీనివాస్, ఆలిండియా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి. సంజీవ్, క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ ఫెడరేషన్ నుండి సిహెచ్. సతీష్ బాబు, మోహన్ బాబు, ఆంజనేయులు, గురుమూర్తి, వీర రాఘవయ్య, ధర్మారావు, రాజగోపాల్, రమణారెడ్డి, రమేష్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.